

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,11 జూన్ 2025

8 పేజీలు


# కూటమి ఏడాది పాలన

## అభివృద్ధి,సంక్షేమం..

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన కొనసాగించిందనికాకినాడసిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.మంగళవారం శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయం నందు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ జూన్ 12వ తేదికి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం సాయంత్రం 4గంటలకు కాకినాడ నగరం బాలాజీ చెరువు సెంటర్ నుండి సాలిపేట, మెయిన్ రోడ్డు మీదుగా తిరిగిబాలాజీ చెరువు సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు సరిచేసి,ప్రజాసంక్షేమాన్ని, నియోజక వర్గ అభివృద్ధిపై దృష్టసారిస్తూ, ప్రజల అభిప్రాయల కు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని కాకినాడ నగరాన్ని రక్షించుకోవాలన్న ధృఢచిత్తంతో వైసీపీపాలకులు కుయుక్తులకుచరమగీతం పాడాలన్న కృతనిశ్చయంతో 2024సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ నగర ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా కూటమి పార్టీకు కనివినీ ఎరుగని విజయం కట్టబెట్టారని, రాబోయేకాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచి ప్రజా పరిపాలనకొనసాగించడం జరుగుతుందని కొండబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు,

- తరువాయి 2లో..

# 'యోగా'తో ప్రతీ ఒక్కరూ

## ఆరోగ్యం కాపాడుకోవాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి వ్యక్తి యోగా చేసి, ఆరోగ్యంగా ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా మెయిన్‌రోడ్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో యోగా కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డు సెంటర్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో యోగ ప్రతిజ్ఞ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం చేయించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పంచాయతీ స్థాయిలో, మండల స్థాయిలో యోగాపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. యోగా కార్యక్రమం మే నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఏజెన్సీ గ్రామాల్లో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే యోగాకు మంచి గుర్తింపు ఉందన్నారు. రోజు ప్రతి వ్యక్తి యోగా చేసి మీ ఆరోగ్యాలుకాపాడుకోవాలన్నారు.ప్రభుత్వ అధికారు లు, సిబ్బంది మాత్రమే కాదని ప్రతి వ్యక్తి యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.ఈనెల 21వ తేదీ




విశాఖపట్నంలో యోగాకార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని, రంప చోడవరం ఐటీడీఏ నుండి విశాఖపట్నంలో నిర్వహిం చనున్న యోగాకార్యక్రమంలో పాల్గొన వచ్చునన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, డిఎల్‌డిఓ కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి రమణి, తాసిల్దార్ పి.రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ షేక్‌జిలానీ,ఏడిఏలు సిహెచ్‌కెవి చౌదరి, కె.సావిత్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాస రావు, రవికుమార్, గాబ్రియల్, సుబ్బయ్య ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, పి.వెంకటరమణ, మల్లికార్జున రావు, యంఎఓకె.లక్ష్మణ్, ఏవో పి.జయంతి, ఎస్ఓ టి.మార్తమ్మ, ఐటీడీఏ మేనేజర్ బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు

- తరువాయి 2లో..

# ఫలించిన ఎంపీ

## ఉదయ్ శ్రీనివాస్ కృషి

- ఐఐఎఫ్‌టి నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు
- త్వరలోనే క్యాంపస్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి హామీ



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద నిర్మాణంలో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి) క్యాంపస్ పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ప్రతిష్టాత్మక ఐఐఎఫ్‌టి క్యాంపస్ 2022అక్టోబర్‌లో కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో భవనంలో తాత్కాలిక క్యాంపస్‌ను అప్పటి కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్‌లు ప్రారంభించగా,అప్పటిరాష్ట్ర

- తరువాయి 2లో..







# ప్రణాళికాబద్ధంగా

## అభివృద్ధికి కృషి చేద్దాం


**- కుడా సిబ్బందితో వైస్ చైర్మన్ రాహుల్ మీనా**
**- మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన సిబ్బంది**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రణాళికాబద్ధ అభివృద్ధికి, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నైపుణ్యవంతమైన మాస్టర్ ప్లాన్ రూపకల్పన, అమలు, పట్టణాల అభివృద్ధికి కలిసి పనిచేద్దామని జాయింట్ కలెక్టర్, కుడా వైస్ చైర్మన్ రాహుల్ మీనా అన్నారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో కాకినాడ నగరపాలక సంస్థ ప్లానింగ్ అధికారి సీహెచ్. సత్యనారాయణ, ఎస్టేట్ అధికారి ఎస్.రామ్మోహన్, అసిస్టెంట్ ఎకౌంటు అధికారి వి.కావ్య, ప్లానింగ్ అధికారులు రాజు,కృష్ణారావు,శివరామకృష్ణ జేసీ రాహుల్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుడా వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల ప్రణాళికబద్ధ అభివృద్ధికి ప్రతి అధికారి కృషిచేయాలని,ఆ దిశగా అందరం కలిసి పనిచేద్దాం అన్నారు.

# వరదల సమయం

## రానే వచ్చింది..

**పోలవరం నిర్వాసితులకు దారేది..?**



**కూనవరం,మేజర్‌న్యూస్ :** కూనవరం మండలంలోని తొమ్మిది గ్రామాలకు ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల మొదటి ప్రాధాన్యత కలిగిన గ్రామాలుగా నిర్దేశించారు. గ్రామసభ స్ట్రక్చర్ వేల్యూలు నిర్ధారించి నిర్వాసితులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామసభల్లో ఆమోదింప చేశారు అయినా ఇప్పటివరకు నిర్వాసితులకు స్థలాల సేకరించటంలో జాప్యం నెలకొంది బస్సులు ఏర్పాటు చేస్తాం భూమి చూపెడతామని అధికారులు అనేక సార్లు చెప్పిన ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు రెండు నదుల మధ్యలో

- తరువాయి 2లో..

# నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశం



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అల్లవరం మండలం కోడూరుపాడు, సీతారాంపేట గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని అల్లవరం మండలం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ యార్లగడ్డ రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ డా. సామ్రాట్, కే.బి.మధుమాదిగ,కోఇంచార్జ్ డాన్‌సూరిమాదిగలు హాజరై మండలాలోని గ్రామ కమిటీల నిర్మాణం కోసం ఇంచార్జులను ప్రకటించడం జరిగింది. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని జులై 7న గ్రామ గ్రామాన పండుగ జాతరలాగా జరూపుకోవాలని అందుకోసం ఉద్యమం ప్రారంభం నుండి ఇప్పటిదాకా మన జాతితోపాటు ఇతర కులాలు, కులసంఘాలు, ప్రజా సంఘాలు, పొలిటికల్ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలను ఆహ్వానించి గౌరవించుకొని రాబోయే కాలంలో సమాజానికి సమసమాజ స్థాపన కోసం ఉద్యమ రూపంలో అండదండగా ఉండేవిదంగా ఎంఆర్‌పిఎస్ ఉంటుందని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ అమలాపురం నియోజకవర్గంలోని అల్లవరం మండలంలో నూతన గ్రామ కమిటీలు పూర్తిచేయాలని జిల్లా ఇంచార్జ్ డా. సామ్రాట్, కే.బి.మధు మాదిగ పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సవరపు బైరమూర్తి మాదిగ, ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సత్తాల దుర్గారావు, జొన్నాడ రామకృష్ణ, యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, పెదపూడి నాగబాబు, ముమ్మిడివరపు సుదీర్, లుటుకుర్తి కళ్యాణ్, యార్లగడ్డ ప్రసాద్, యార్లగడ్డ ఏడుకొండలు, కొడమంచిలి శ్రీను మొదలగువారు పాల్గొన్నారు.

# 'పోలవరం' కార్యాలయాల్లో రిటైర్డ్ ఉద్యోగులకు అవకాశం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయాలలో పనిచేయుటకు రిటైర్డ్ తహశీల్దార్లు, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్లు నుండి,అదేవిధంగా రిటైర్డ్ సివిల్ ఇంజనీర్లు నుండి తాత్కాలిక పద్ధతిపైపనిచేయుటకు దరఖాస్తులుస్వీకరించడం జరుగు తుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆర్‌అండ్ ఆర్ కార్యాలయాల్లో తాత్కాలిక పద్ధతిపై రిటైర్డ్ తహశీల్దార్లు, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్లు 8 పోస్టులకు, అదేవిధంగా రిటైర్డ్ సివిల్ ఇంజనీర్లు 8 పోస్టులకుపోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అల్లూరి సీతారామరాజుజిల్లా పరిధిలోని రంపచోడవరం, ఎటపాక, చింతూరు, ఏలూరు జిల్లా పరిధిలోని కెఆర్ పురం, పోలవరం ఆర్ అండ్ ఆర్ కార్యాలయాల్లో పనిచేయుటకు ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం తాత్కాలిక పద్ధతిపై మొత్తం 16 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు సమర్పించిన వారికి వారి అర్హతలను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఆసక్తిగల రిటైర్డ్ తహశీల్దార్లు, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్లు, రిటైర్డ్ సివిల్ ఇంజనీర్లు ధవలేశ్వరంలోని ఆర్‌అండ్ ఆర్ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో స్వయంగా దరఖాస్తులు సమర్పించుకోవచ్చని సబ్ కలెక్టర్ కల్పశ్రీ తెలిపారు.

# ప్రకృతి ప్రేమికులందరూ అగ్నిహోత్రం చేయొచ్చు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : ప్రతిరోజు సూర్యోదయ, సూర్యాస్తమయాలలో అగ్నిహోత్రం చేసి ఆ సువాసన స్వీకరించటంతోనే శరీరంలో ఉన్న కొన్ని దుష్పరిమాణాలు పోతాయని ఆరా ఫౌండేషన్ యోగా గురువు కరిబండి రామకృష్ణ తెలియజేశారు. కొబ్బరి తోటలోని బోగవిల్లి రాజేశ్వరరావు, సుజాత దంపతులు వారి నివాసంలో ఈ క్రతువు ను నిర్వహించారు. ఈ క్రతువు ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కలుగుతుందని, మానసిక రుగ్మతలు తొలగి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండడానికి దారితీస్తుందని రామకృష్ణ తెలియజేశారు. కోవిడ్ వంటి వ్యాధులను సైతం దరి చేరకుండా చేయగలిగే శక్తి ఈ అగ్నిహోత్రానికి ఉందని, వేద కాలం నుండి ఆచరిస్తున్న ఈ అగ్నిహోత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. బోగవిల్లి రాజేశ్వరరావు, అపర్ణ ప్రసాద్ పలువురు వారి అనుభవాలను అగ్నిహోత్రం వల్ల కలిగే ప్రయోజనాలను పూర్వీకుల ఆచరించిన విధి విధానాలను తెలియజేశారు. ఈ క్రతువులో నున్న నాగేశ్వరరావు, రాజు, ఎల్ఐసి త్రిమూర్తులు,శిష్య బృందం పెద్ద సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

## 100 మీటర్ల నల్ల జెండాతో

# మహిళల నిరసన జ్వాలలు

### - కూటమి మహిళలచే భారీ మానవ హారం

పాలకొల్లు మేజర్ న్యూస్: మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిన సాక్షి ఛానల్, పత్రికను వ్యతిరేకిస్తూ వంద మీటర్ల జెండాతో కూటమి మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి, జనసేన, భాజపాలకు చెందిన కూటమి మహిళలు చేయి చేయి కలుపుతూ నల్ల జెండాతో పాటు నల్లటి బెలూన్లు పట్టుకొని భారీ మానవహారం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి, పట్టణ వార్డు నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాక్షి ఛానల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజధానిపై విషపూరిత వ్యాఖ్యలు ,మహిళలను అసభ్యంగా మాట్లాడిన సాక్షి పేటెంట్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస రావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అందుకు బాధ్యులైన జగన్,సతీమణి భారతి రెడ్డిలు క్షమాపణ చెప్పాలని, సాక్షి ఛానల్ ను, పత్రికను మూసివేయాలని మహిళలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలను అసభ్యంగా మాట్లాడిన కార్యక్రమాన్ని ప్రచారం చేసిన సాక్షి ఛానల్ పై మండిపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని దగా మోసం చేసిన మహిళా ద్రోహి జగన్ అని వాక్యానించారు. ప్రధాన రహదారి వెంబడి జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కి ఎటువంటి ఇబ్బంది కలక్కుండా పార్టీ శ్రేణులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దబ్బా ఎస్తేరు రాణి, కార్యదర్శి పెండ్యాల భవాని, సంగుల విజయలక్ష్మి,పులి మాదురి, అంబాల లక్ష్మి జ్యోతి, మధ్యమహాలక్ష్మి,రెల్లి రమాదేవి, కాసాని శశిరేఖ, పోతుల మంగాదేవి,ద్రాక్షరపు జ్యోతి,తాళ్లూరువిజయలక్ష్మి, కౌరు నాగలక్ష్మి,కొండేటి లక్ష్మి, పారుపల్లి కనకదుర్గ,పాల నాగలక్ష్మి, తాళ్లూరు విజయలక్ష్మి, దేవగానుగుల వరలక్ష్మి,జనసేన వీర మహిళలు మైగాపులు పద్మ, రియా ఇంటికి క్రాంతి, వాక నాగమణి, మురాల విజయలక్ష్మి,బీరా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెచ్చెట్టిబాబు, గండేటి వెంకటేశ్వరరావు, మహమ్మద్ జానీ, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, శిడగం సురేంద్ర, కొల్లు ప్రసాదు, పీతల శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, అల్లం తాతాజీ, సలాది బాబు, నాయుడు మల్లుల వెంకట్, గాదే చిన్న వెంకన్న, తమ్మినేడి సత్యనారాయణ,రావాడ్ వెంకటేశ్వరరావు, మద్దు సత్యనారాయణ,ముచ్చర్ల శ్రీనివాస్,మేడిశెట్టి కేశవ, వందరపు శ్రీనివాస్, వాకా శ్రీనివాస్,అన్నా బత్తుల దుర్గారావు, మండల రాంప్రసాద్, కిలారి రామారావు, తదితరులు వచ్చి సంఘీభావం తెలిపారు.

# కూటమి ఏడాది పాలన అభివృద్ధి,సంక్షేమం..

మొదటిపేజి తరువాయి

బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, తుమ్మల రమేష్, పంతాడి రాజు, చింతా పేర్రాజు, ఒమ్మి బాలాజీ, ఎ.వి.డి.మెంటారావు, తాజుద్దీన్, చింతలపూడిరవి,అంబటి చిన్న, సీకోటి అప్పలకొండ, కోనాడ ప్రకాష్, బంగారు సత్యనారాయణ, ఎరిపిల్లి రాము, తుమ్మల సునీత, పిర్ల లక్ష్మీ ప్రసన్న, వడిసెల దాలమ్మ, రాణి, బత్తిన ఉమా, మూగు రాజు, మోసా పేతురు, పసుపులేటి వెంకటేశ్వరరావు,నల్లూరి శ్రీనివాస్, గోపిశెట్టి బూరయ్యతదితరులు పాల్గొన్నారు.

# 'యోగా'తో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవాలి

మొదటిపేజి తరువాయి

వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు,డి.ప్రభాకర్‌రావు,రాజన్, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్లు కె.తిరుపతిరావు, భవానీ, పంచాయతీ కార్య దర్శులు,అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వంక్యాంపస్ శాశ్వతభవన నిర్మాణానికి యు.కొత్తపల్లి మండలం, పొన్నాడవద్ద 25ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.229.81కోట్లుకాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో50 శాతంనిధులు భరించేలా ఒప్పందంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేయడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఈ దశలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని క్యాంపస్ ను ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయలనే లక్ష్యంతో గత ఏడాది నవంబర్ 20న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తోపాటు, కేంద్రమంత్రి పీయుష్ గోయల్‌కు లేఖలు రాసి నిధులు మంజూరుకు సహకరించా లని విజ్ఞప్తి చేశారు, దీంతో పాటు ఎప్పటికప్పుడు ఢిల్లీలో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధులను స్వయంగా కలిసి ఒత్తిడి తేవడంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ.25 కోట్లు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులతో పాటు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను సమీకరించి త్వరలోనే క్యాంపస్ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# వరదల సమయం రానే వచ్చింది..

మొదటిపేజి తరువాయి

ఉన్న కూనవరానికి స్థలం కేటాయింపులు చేసి ఇస్తే బాగుండేదని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు ప్రతి నిర్వసితులకి ఇల్లు సొంతంగా నిర్మించుకోవాలని ఇంటి నిమిత్తం రెండు లక్షల 85000 ఇస్తామని అధికారులు సభలలో తెలియజేశారు 2,85,000 రూపాయలకు ఏ విధంగా ఇల్లు నిర్మించాలో నిర్వాసితులకు అర్థం కావడం లేదు. ఇంటి నిర్మాణానికి అధిక ధర ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెబుతున్నారు. ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదు సారవంతమైన భూములు వాణిజ్య పంటల పండించే ప్రాంతం 100 కోట్ల టర్నోవర్ కలిగిన గ్రామం ఈ ప్రాంతం నుంచి తరలి వెళ్లి వేరొక ప్రాంతంలో జీవించటం కష్టతరమైన అన్ని ఇబ్బందుల ను అధిగమించి ప్రభుత్వ ఆదేశానుసారం తరలి వెళ్ళటానికి సిద్ధమైన త్యాగదనులకు పరిష్కారం చూపవలసిన బాధ్యత అధికారుల ది జూలై నెలలో వరదలు వస్తే ఈ ప్రాంత ప్రజలు బ్యాక్ వాటర్ పుణ్యమా అని మునిగి పోవాల్సి వస్తుంది వచ్చిన తర్వాత ఎన్ని ఇల్లు ఉంటాయో తెలియదు. ఈ ప్రాంతంలో నివాసించాల్సి వచ్చిన నీళ్లు నిర్మించుకునే ధైర్యం ఈ ప్రాంత ప్రజలకు లేదు ఏ క్షణమైన ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లాల్సి వస్తుంది రానున్న వరదలను దృష్టిలో ఉంచుకొని నిర్వాసితులకు తక్షణం ఇళ్ల స్థలాలు ఇంటికి కావలసిన స్థలాన్ని ఇచ్చి ఆదుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# విచ్చలవిడిగా రేషన్ మాఫియా

## – గవర్నమెంట్ ఉద్యోగుల అండ దండలతో



తొండంగి,మేజర్‌న్యూస్ : తుని నియోజకవర్గం తొండంగి మండలంలో అడ్డగోలుగా పట్టపగలు రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలుచేసి స్థానిక గ్రామాలలో ఉన్న రైస్ మిల్లర్లకు తరలిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు విచ్చలవిడిగా రెచ్చి పోతున్నారని పలువురు అంటున్నారు. వీరికి అధికారుల అండదండలు ఉన్నాయి. మమ్మల్ని ఎవరు ఏంచేయలేరు అని దళారులు అంటున్నట్లు వినికిడి. అడ్డదారుల లో సంపాదనకు అలవాటు పడి ప్రభుత్వ వ్యవస్థలను సైతం బురిడీ కొట్టించి పగలు రాత్రి తేడా లేకుండా రేషన్ బియ్యాన్ని అడ్డదారుల్లో దళారులకు అందిస్తున్నారు. పట్టపగలే రేషన్ మాఫియా ఇంతలా రెచ్చిపోతున్నా కూడా ఆ గ్రామ రెవిన్యూ అధికారి, ఎంఎస్ఓ, మండల అధికారులు మాత్రం ఏమి తెలియనట్లుగా వ్యవహరించడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో అంటూ కొందరు గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే ఆ గ్రామ పరిధిలోని రెవెన్యూ అధికారులు గత కొంత కాలంగా ఉన్నా లేనట్లే వ్యవహరించడంతో సీతారామపురం గ్రామంలో అక్రమ రేషన్ దందా కూడాఅధికమొత్తంలో జరుగుతోం దని, ఒకవేళ ఎవరైనా ఈ గ్రామంలో జరిగే అక్రమ దందాలపై సమాచారం ఇచ్చినా కూడా సంబంధిత శాఖలు నుండి స్పందన కూడా ఉండదని, పిర్యాదు చేసినవారిని ఇబ్బందికి గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాలలో జరుగుతున్న దందాలపై ఎవరైనా ప్రశ్నిస్తే ఎంతోకొంత ముట్ట చెబుతాం ఇక్కడనుండి తక్షణమే వెళ్ళిపోవాలి అంటూ హుకుం జారీ చేయడం ఈ గ్రామాల పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్నటువంటి వారి ప్రత్యేకత. దొరికితే ముడుపుల మాయాజాలం. గ్రామాలలో జరుగుతున్న రేషన్ మాఫియాపై సమాచారం అందుకున్న అధికారులు కానీ ఆ ప్రాంతానికి వెళితే వెంటనే ఎంతో కొంత ముట్టజెప్పి అక్కడ నుండి పంపించేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికైనా రెవెన్యూ వ్యవస్థ మొద్దు నిద్ర వీడి మండలంలో గ్రామంలో జరుగుతున్న అక్రమ రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపి సంబంధిత అక్రమాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర-2025 కార్యక్రమం

–'యోగా' మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది
–డైరెక్టర్ డాక్టర్ నాయుడు



కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగ గురువు టి తేజేశ్వరరావుచే యోగాసనాల సాధన, అవగాహన నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ యోగా అనేది వేల సంవత్సరాల నాటి పురాతన భారతీయ తత్వశాస్త్రం అని అన్నారు. సాధన చేయడం వలన గుండె సంబంధ వ్యాధులు రావని అన్నారు. కండరాల బలం మెరుగుపడటం మరియు రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. యోగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు. యోగా శిక్షకులు తేజేశ్వరరావు మాట్లాడుతూ యోగ శాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. యోగ విద్య ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. రోజు సూర్య నమస్కారాలు చేయాలని అన్నారు. అష్టాంగ యోగ మార్గాలను తెలిపి, అధ్యాపకులతో ఏకాగ్రత ఆసనాలను వేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను, శిక్షణ ఇచ్చిన తేజేశ్వరరావును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అధ్యాపకులు పాల్గొన్నారు.

# ర్యాంకుల కేటాయింపుపై ఆందోళన వద్దు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ప్రవేశ పరీక్షా ఫలితాలలో భాగంగా సుమారుగా 15వేల మంది అర్హత సాధించిన విద్యార్థుల 10+2 మార్కులు అందుబాటులో లేని కారణంగా ర్యాంకులను కేటాయించడం జరగలేదని, దీనిపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు సూచించారు. మార్చి, 2025లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఏపి & తెలంగాణ బోర్డులకు చెందిన రెగ్యులర్ విద్యార్థులు వారి ఇంటర్ మార్కులను అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదన్నారు. అలాగే మార్చి 2025లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఏపి & తెలంగాణ బోర్డుల రెగ్యులర్ విద్యార్థులకు ర్యాంకులు కేటాయించకపోతే ఏపి ఈఏపిసెట్ దరఖాస్తులో తమ ఇంటర్మీడియట్ హాల్‌టికెట్ నెంబర్‌ను సరిచూసుకుని హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఫోన్ ద్వారా గాని, మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించాలన్నారు. ఏపి & తెలంగాణలలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసిన విద్యార్థులు వారి మార్కులను అప్‌లోడ్ చేయవలసిన అవసరం లేదని, వారి మార్కులను ఆయా బోర్డుల నుండి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపి మరియు తెలంగాణ సప్లిమెంటరీలో పాసైన విద్యార్థులకు త్వరలో ర్యాంకులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు కాకుండా ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, డిప్లమో మరియు ఇతర బోర్డులకు చెందిన 10+2 విద్యార్థులు వారి యొక్క ఇంటర్ మార్కులను బుధవారం నుండి ఏపి ఈఏపిసెట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయవలసిందిగా సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్ల ద్వారా గాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించవచ్చునని కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు.

# 10 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు నిరసన



పిఠాపురం, మేజర్ న్యూస్ : ఇటీవల కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలుగా మార్పు చేస్తూ జీవో జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పిఠాపురం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నాయకులు కె. చిన్న మాట్లాడుతూ... బ్రిటిష్ కాలం నుండి ఎనిమిది గంటల విధానం కొనసాగుతుంద న్నారు. ఈరోజున రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాలని తూచా తప్పకుండా అమలు చేస్తూ పని గంటలు పెంపు చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేస్తోందన్నారు. జీతాలు పెంచకుండా... పనిగంటలు పెంచి కార్పొరేటర్లకు, కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును పాటించకుండా, సమాన పనికి సమాన వేతనం కల్పించకుండా, కార్మికులకు ఉపాధి, అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ పునరుద్ధరణ వంటి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా... ఇటువంటి నిర్ణయాలు సమంజసం కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఈ పని గంటల పెంపును ఉపసంహరించు కోవాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వీరబాబు, సూర్యచక్రం, గోపాలకృష్ణ, నళిని, సత్యవతి, కుమారి, భవాని, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# అఫీషియల్ విజిట్‌లో భాగంగా పెరవలి లయన్స్ క్లబ్‌ను సందర్శించిన 316 జి గవర్నర్ వేణుబాబు



–ముఖ్య అతిథులుగా వంక రాజకుమారి, పిడిజి మాదిరెడ్డి బాబురావు

పెరవలి, మేజర్ న్యూస్ : లయన్స్ గవర్నర్ అఫీషియల్ విజిట్ లో భాగంగా 316 జి లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు జూన్ 10 వ తేదీ మంగళవారం పెరవలి మండలం లయన్స్ క్లబ్ ను సందర్శించి లయన్స్ క్లబ్ ద్వారా ఈ సంవత్సరంలో చేసిన,చేస్తున్న సామాజిక కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను పరిశీలించారు. 15 సంవత్సరాల క్రితం ప్రముఖ పారిశ్రామికవేత్త లైన్ వంక రవీంద్రనాథ్ ప్రారంభించిన పెరవలి మండలం లైన్స్ క్లబ్ సేవలలో ముందుందని ఎక్కడ అవసరం ఉందో తెలుసుకుని అక్కడ అవసరాలు తీరుస్తున్న పెరవలి మండలం లైన్స్ క్లబ్ కు రాబోయే ప్రెసిడెంట్ లందరూ ఇదే సేవభావాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. గవర్నర్ వేణుబాబు తన పర్యటనలో భాగంగా ముందుగా అన్నవరప్పాడు గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేశారు. అక్కడ వారికి పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు సాదర స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వర స్వామి స్వామివారిని దర్శించుకున్న అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని బహుకరించారు. తదుపరి పిడిజి మాదిరెడ్డి బాబుజిరావు మరియు ఇతర సభ్యుల ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన ప్లాస్టిక్ కుర్చీలను అన్నవరప్పాడు గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలకు మల్లేశ్వరం గ్రామంలో ఉన్న ఒక అంగన్వాడీ కేంద్రానికి పెరవలి గ్రామంలో ఉన్న ఒక అంగన్వాడీ కేంద్రానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ వంక రాజకుమారి, పిడిజి మాదిరెడ్డి బాబుజిరావు, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ మద్దుకూరి శ్రీహరి,డిస్ట్రిక్ ట్రెజరర్ వైట్ల రామారావు,లతోపాటు పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొలా సీతయ్య నాయుడు, సెక్రటరీ బూరుగుపల్లి రాజు, ట్రెజరర్ ఏడిద వీర వెంకట సత్యనారాయణమూర్తి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు శిరిగినీడి శేషగిరిరావు, సలాది ఉదయభాస్కరరావు, లయన్స్ క్లబ్ నెంబర్లు కేశవమూర్తి సిడిపిఓ ఆశా రోహిణి,సూపర్వైజర్ సరోజినీ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ప్రజాసేవలలో మెరుగైన సంతృప్తి స్థాయిలను తీసుకునిరావాలి




అమలాపురం, మేజర్ న్యూస్ : సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ, రేషన్ పంపిణీ, దీపం-2 మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ, గ్యాస్ డోర్ డెలివరీ, ఆసుపత్రి వైద్య సేవలు, దేవాలయ వసతులు ఆర్టీసీ ప్రయాణ సదు పాయాలు పారిశుద్ధ్యం వంటి ప్రజా సేవలలో మెరుగైన సంతృప్తి స్థాయిలను తీసుకునిరావాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండలస్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరిచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ మాధ్యమాల ద్వారా ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా జిల్లాలో ఆయా సేవల అందుబాటులో మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకునిరావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, అవినీతికి ఆస్కారం లేకుండా పింఛన్లను సకాలంలో అందించాలన్నారు. అన్నా క్యాంటీన్లను మున్సిపల్ కమిషనర్లు సకాలంలో తెరిచి ఉంచేలా నాణ్యమైన భోజనాన్ని అందించేలా నిత్యం పర్యవేక్షించి నాణ్యమైన సేవలను అందించాలన్నారు. ఎరువులు విత్తనాలను వ్యవసాయ శాఖ అధి కారులు రైతాంగానికి సకాలంలో అందించి ఎటువంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా పరిశీలించాలన్నారు. మాదకద్రవ్యాలకు యువత బానిసలు కాకుండా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వారానికి నాలుగు అంశాలు చొప్పున ప్రభుత్వ సేవలు సరళిని సమీక్షిస్తోందని, ఆ దిశగా అధికారులు అంకితభావం జవాబుదారితనంతో ప్రజాసంతృప్తి కొలమానంగా పనిచేయాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల సమస్యలను విచారణ చేస్తున్నారన్నారు. ఐవిఆర్ఎస్ ద్వారా ఏయే గ్రామాల నుండి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో మ్యాపింగ్ చేసి సంబంధిత మండల అధికారులు పర్యవేక్షణ కొరకు నివేదించాలన్నారు. ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, మొదటగా వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులతో మర్యాదపూర్వకంగా పలకరించి మెరుగైన వైద్య చికిత్సలు అందించి రోగి సంతృప్తి చెందేలా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. వైద్యులు సిఫార్సు చేసిన వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అందుబాటులో ఉన్న ఔషధాలను సరఫరా చేసి ప్రతి పారామీటర్ వారీగా రోగులకు చికిత్సలు అందించాలన్నారు. సిబ్బంది సత్ప్రవర్తనతో ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరిస్తూ అంకితభావంతో సేవలు అందించాలని సూచించారు. లబ్ధిదారులు ఫిర్యాదు నమోదు సమయంలో అందించిన సెల్ నెంబరు ఆధారంగా ఐవిఆర్ఎస్ ద్వారా సర్వీస్ రిక్వెస్ట్ స్పందనను ఫిర్యాదుదా రుల నుండి ప్రభుత్వం సేకరించి సంతృప్తికరం కానిచో మరల యొక్క దరఖాస్తులు పునరావృతం అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆ విధంగా కాకుండా అత్యంత పారదర్శకంగా జవాబుదారితనంతో సమస్యను పరిష్కరించాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందన్నారు. ఏ మండలంలో ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయో పరిశీలించి వాటిని ఎంపీడీవోలు చక్కదిద్దాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్లలో బస్సుల రాకపోకల, ధరల పట్టికలు ప్రదర్శించాలని, త్రాగునీరు మరుగుదొడ్లు వసతులు, మెరుగైన పారిశుధ్య ఏర్పాటులు చేపట్టాలన్నారు. ప్రముఖ ఆలయాలలో దర్శన ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు, వెయిటింగ్ రూములు, ప్రసాదాల తయారీ, భక్తులు వసతులు అంశాలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లు నాణ్యమైన విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాం తాలలో ఇంటింటి నుండి చెత్త సేకరణ, వారానికి రెండు రోజుల చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు సక్రమంగా ఇంటి వద్దనే నిత్యవసరాలు డెలివరీ చేయాలన్నారు. దీపం-2 కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించాలన్నారు. గ్యాస్ ఇంటింటి డెలివరీ సందర్భంలో అదనంగా డబ్బులు వసూలు చేయరాదని ఆయన సూచించారు. ప్రజా సంతృప్తి స్థాయిలను రాష్ట్ర ప్రభుత్వం నిత్యం పర్యవేక్షిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్డీవోలు పి.శ్రీకర్, డి.అఖిల, కే.మాధవి, డిఎం అండ్ హెచ్ఓ దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ఆర్‌టిసి జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో నేడు పలు అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్ నుంచి 70 లక్షలు రూపాయల నిధులతో దేవరపల్లి నుండి కొత్తపాలెంలో నిర్మించనున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుంచి 15.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించండి



అమలాపురం, మేజర్‌న్యూస్ : ప్రతి మండలంలో సేంద్రియ వ్యవసాయం విస్తరణకు గల అవకాశాలను కొబ్బరిలో అంతర పంటలుగా కోకో, పశు గ్రాసం, పశువుల కొట్టాల విస్తరణకు ఉన్న అవకాశాలపై మండలాల వారీగా ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక గోదావరి భవన్ నందు వ్యవసాయం ఉద్యానం పశుసంవర్ధనం శాఖల సమన్వయంతో సమావేశం నిర్వహించి ఇటీవల నూతనంగా వెలువడిన నూతన మార్గదర్శకాల ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం అనుసంధానంతో సాగు విస్తరణకు గల అవకాశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ అనుసంధానంతో కోనసీమ జిల్లాలో సేంద్రీయ వ్యవసాయ సాగు, కొబ్బరిలో అంతర పంటగా కోకో సాగు, పశుగ్రాస ఉత్పత్తి, పశువుల కొట్టాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈనెల 16వ తేదీ మండలాలవారీగా సేకరించిన ప్రతిపాదనలను క్రోడీకరించి పథకం అనుసంధానంతో సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఉద్యాన అధికారి బి.వి.రమణ, పశు సంవర్ధక అధికారి వెంకట్రావు, ఎల్‌డిఎం కేశవ్ వర్మ, మూడు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన 'అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమం




అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం, బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో దేవర్లంక అంగన్వాడీ స్కూల్ నందు బేటి బచావో - బేటి పడావో కౌమార బాలికల సాధికారత వైపు పయనం గ్రామస్థాయి వేసవి శిబిరాలలో భాగంగా ఆఖరి కిశోరి వికాసం-2 ప్రోగ్రాం మంగళవారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడమైనది. సదరు కార్యక్రమంలో సర్పంచ్ అంగన్వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమం ద్వారా 3-5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ స్కూల్స్ నందు జాయిన్ చేయాలని, బాలల హక్కుల చట్టాల గురించి, పరిశుభ్రత, బాల్య వివాహాలు అరికట్టుట గురించి, పిల్లల డ్రాపౌట్ గురించి, బాలకార్మికులు లేకుండా చేయుటం గురించి మాట్లాడినారు. సదరు కార్యక్రమంలో సి.హెచ్.వెంకటలక్ష్మి ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్ ఎస్.వెంకటలక్ష్మి, బస్వాని విజయకుమారి, దొమ్మేటి ఝాన్సీ లక్ష్మి, ఎమ్.అనంతలక్ష్మి, డి.కృష్ణవేణి, కె.భవాని, వై.దుర్గాభవాని, సచివాలయం మహిళా పోలీస్ కె.శైలజ, ఎం.ఎల్.హెచ్.పి సౌమ్య, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశ వర్కర్లు, డోక్రా యానిమేటర్ ఇళ్ళ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై దాడిని ఖండిస్తూ కలెక్టర్‌కు వినతి పత్రం



అమలాపురం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉన్న అందరు తహశీల్దార్లు అయినవిల్లి తహశీల్దార్ మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా దాడి చేసిన వ్యక్తికి సదరు మండలంలో ఏ విధమైన భూములు లేకపోయినప్పటికీ అతని సంబంధించి ఏ విధమైన కార్యాలయాలు కార్యక్రమాలు గాని ఏ విధంగా పెండింగ్లో లేనప్పటికీ కక్షపూరితంగా వచ్చి దాడి చేయడం అనేది తీవ్రంగా ఖండిస్తూ దోషుల మీద చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ విషయంలో జిల్లా నుండి వచ్చిన అందరు తహశీల్దార్లు అయినవిల్లి తహశీల్దార్ నాగలక్ష్మమ్మకు సంఘీభావాన్ని తెలియజేస్తూ దోషులకి శిక్ష పడేంతవరకు కూడా అందరం తోడుగా ఉంటామని తెలియజేసారు. సంఘటన జరిగిన వెంటనే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంటనే స్పందించినందుకు వారికి యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీ ఆర్ఎస్ఏ మరియు ఏపీ జేఏసీ అధ్యక్షులు డి.శ్రీనివాస్, మరియు జిల్లాలో అందరూ తహసీల్దారులు, మరియు డిప్యూటీ తాసిల్దారులు పాల్గొన్నారు.

## ఛండీహోమంలో పాల్గొన్న భక్తులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వెంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులు పులిహోరా ప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ఉద్యోగ నియామకాల చట్టం ప్రకటించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమాకాల చట్టం ప్రకటించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్, టిఏసి కమిటీ సభ్యులు సోళ్ల బొజ్జిరెడ్డికి ఆదివాసీ జేఏసీ నాయకులు మంగళవారం విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం తక్షణమే టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్లో తీర్మానం చేసి ప్రకటించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్, టిఏసీ కమిటీ సభ్యులు సోళ్ల బొజ్జిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే మరికొన్ని సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర మాట్లాడుతూ 2025 జనరల్ డిఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయించి ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలని, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, అన్ని ఐటిడీఏలు ద్వారా ట్రైకార్ రుణాలు ఆదివాసీ యువతకు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని, రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన దొర పేరుతో ఆదివాసీ ప్రత్యేక జిల్లా ప్రకటించాలని, దేవారం, శరభవరం గ్రామపంచాయతీలు పరిధిలో రైతులకు ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువకు పూడిక తీసి కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, దేవారం, ఇందుకూరు గ్రామ పంచాయతీల్లోని చెరువులకు కొత్త తూములు, కలింగులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గోకవరం డిపో నుండి దేవారం గ్రామానికి వచ్చే ఏపీఎస్ఆర్టీసీ బస్ టైమింగ్స్ ఉదయం 8 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు వచ్చే విధంగా మార్పు చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలకు సోలార్ పెన్సింగ్ మంజూరు చేయాలని, చిన్నారిగండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనికికలపాడు గ్రామానికి సురక్షిత మంచినీటి ఆర్వో ప్లాంట్ మంజూరు చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని, దేవారం, ఇందుకూరు, చొప్పకొండ, డిఎన్ పాలెం గ్రామపంచాయతీలలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాలు తొలగించి కొత్త అంగన్వాడీ బిల్డింగులు మంజూరు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని మండల కేంద్రాల్లో జీడిపిక్కల మినీ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలకు తారు రోడ్లు యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలని, ఆదివాసీ రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని మొదలైన సమస్యలపై వినతి పత్రాలు అందజేశామన్నారు. ఆయా సమస్యలపై ఎస్టీ కమిషన్ చైర్మన్, టిఏసి కమిటీ సభ్యులు చోళ్ల బొజ్జి రెడ్డి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, సిహెచ్.తేజ తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరప్పాడు అంగన్వాడిలో కిషోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమాలు

**-బాల్యవివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు మరియు నివారణపై అవగాహన**



**పెరవలి,మేజర్న్యూస్ :** మండల వ్యాప్తంగా ఖండవల్లి సెక్టార్ పరిధిలోని ఖండవల్లి,అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడెంపాడు, పిట్టలవేమవరం గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో జూన్ 10వ తేదీ మంగళవారం కిషోరి వికాసం వేసవి సెలవులు కార్యక్రమాల్లో భాగంగా బాల్యవివాహాలు వలన కలిగే దుష్ప్రభావాలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండవల్లి సెక్టార్ సూపర్వైజర్ వి. సరోజినీ మాట్లాడుతూ బాల్యవివాహాలు గురించి వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించారు. హెల్త్ డిపార్ట్మెంట్ వారు కిషోర్ బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అన్నవరప్పాడు గ్రామ పంచాయతీ సెక్రెటరీ చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, కిషోరబాలికలు ,గ్రామస్తులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ఆసనాలతో నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్



**- డిప్యూటీ సీఎం ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలపై స్పందించాలి**

**- 35వ రోజు కొనసాగిస్తున్న సమ్మె.**

**కాకినాడ,మేజర్న్యూస్ :** ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్వర్కర్స్ యూనియన్ డిమాండ్స్ పరిష్కరించాలని సుమారు 35రోజులుగా కాకినాడలో విక్టోరియా వాటర్వర్క్సవద్ద సమ్మె జరుగుతుంది. ఈసమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దతు తెలిపారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 రోజులుగా ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం మారితే జీవితాలు మారతాయని, మా జీతాలు పెరుగుతాయని ఆశ పడ్డామని ఆశలన్నీ అడియాసలుగా మిగిలాయన్నారు. ఓడ దాటేవరకు వాడ మల్లన్న వాడ దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రభుత్వం కనబడుతుందని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్లో సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఇంజనీరింగ్ విభాగంలో నీటి సరఫరా,వీధిదీపాలు, టెక్నికల్ నాన్ టెక్నికల్, సెక్యూరిటీ గార్డ్స్, పార్కు మద్దూర్ తదితర రంగాల్లో వర్కర్స్ పనిచేయుచున్నారని వారి సమస్యలపై డిప్యూటీ సీఎం తక్షణమే స్పందించాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను ఆయన అన్నారు. పెరుగుతున్న అధిక ధరల అనుగుణంగా జీతాలు పెంచాలని,ఉద్యోగభద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పండగ జాతీయ సెలవు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా కాకినాడ విక్టోరియా వాటర్ వర్కర్స్ వద్ద సమ్మె చేస్తున్నారని, కార్మికుల సహనాన్ని పరీక్షించొద్దని, ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి చిత్తశుద్ధితో తక్షణమే కార్మికులను చర్చలకు పిలిపించి చర్చలు సఫలం చెయ్యాలని ఆయన అన్నారు.

# బాల్య వివాహ రహిత, బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దుతాం



**పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, మంగళవారం పెద్దాపురం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో మండలంలోని మర్లావ గ్రామంలో అంగన్వాడీ స్కూల్ నందు కిశోరి వికాసం, వేసవి శిబిరాలు ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ, చైల్డ్ హెల్ప్లైన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు. సర్పంచ్ తోట రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో బాలికలను వెంటాడుతున్న లింగ వివక్షత, మీడియా ప్రభావం, సైబర్ నేరాలు, ఆహార లోపం, అనారోగ్యాలు, వ్యక్తిగత ఋతుస్రావ సమస్యలు, అక్రమ రవాణా, సమూలంగా అరికట్టడంతో పాటు భవితకు భరోసా కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. చైల్డ్ హెల్ప్లైన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.ఉమాదేవి, తదితరులు బాల్య వివాహాలు, చట్టాలు, శారీరక వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, వంటివాటిపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి దేవి, గ్రామ నాయకులు పి.గణపతి, వెంకటలక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు ఎస్కె.ఫాతిమా బీబీ, ఎన్.గౌరీదేవి, డ్వాక్రా యానిమేటర్ సిహెచ్.దుర్గ, తల్లితండ్రులు, కౌమర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలలో ఆధార్ నమోదు కేంద్రాలు

**- కమీషనర్ శ్రీకాంత్రెడ్డి**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పెద్దాపురం పురపాలక సంఘంలో 9, 11, 13 సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ 0-6 సం.ల మధ్య వయసు గల చిన్నారులకు బాల ఆధార్, 5-15 వయసు దాటిన చిన్నారులకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను ఈ ఆధార్ నమోదు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని, కావున పురపాలక సంఘంలోని ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలసినదిగా కమీషనర్ శ్రీకాంత్రెడ్డి తెలిపారు.

# పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ వద్ద పాడి రైతుల ఆందోళన




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పామాయిల్ మడ్ను తమకే అందించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాలకు చెందిన పాడి రైతులు పతంజలి ఫుడ్స్ వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పామాయిల్ మడ్ ను రైతులకు ఇస్తూ ఇపుడు పామాయిల్ మడ్డును తమకు ఇవ్వకుండా యాజమాన్యం బయటకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పామాయిల్ మడ్డును వినియోగిస్తే పాల దిగుబడి ఎక్కువగా ఉంటుందని గతంలో ఇదే కంపెనీ ప్రచారం చేసి ఇప్పుడు పామాయిల్ మడ్డును తమకు ఇవ్వడం లేదని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ధరలకే మళ్లీ రైతులందరికీ మడ్ ను ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో పట్టుబడ్డ నెయ్యి కల్తీదే

**– వెలువడిన ఫలితాలు**





**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం మండలంలో కాలువ రేవులో ఉన్న శ్రీలక్ష్మి డ్రై ఫ్రూట్ షాపుకు సంబంధించిన గోడౌన్ గ్రామస్తుల చేత పట్టుబడిన నెయ్యి కల్తీదని తేలింది. మే 22న కాలువ రేవులో కల్తీనెయ్యి దిగుబడి అయినట్లు గ్రామస్తులు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి చూడగా రెండు మూటల్లో కల్తీ నెయ్యి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రెవెన్యూ పోలీసులకు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించారు. కోనసీమ జిల్లా అధికారి పి.శ్రీకాంత్ గ్రామానికి చేరుకుని నెయ్యిని పరిశీలించారు. వెంటనే రెండు నమూనాలు సేకరించి హైదరాబాదులోని ప్రయోగశాలకు పంపారు. వాటి ఫలితాలు మంగళవారం సాయంత్రం వెలువడ్డాయి. అందులో ఒక నమూనాలో పనికి నెయ్యి, మరొకటి నెయ్యిలో నాణ్యత లేదని తేల్చారు. గతంలో ఫిబ్రవరి 15 కూడా ఆత్రేయపురం రేవులో ఒక దుకాణంలో 150 కిలోలు కల్తీ నెయ్యి పట్టుబడింది. అప్పట్లో పూతరేకుల దుకాణాలతో పాటు అక్కడ సేకరించారు. అప్పుడు కూడా కల్తీ నెయ్యి అని బయటపడింది. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తానన్నారు. ఎవరైనా బ్రాండెడ్ కాని నెయ్యి అమ్మినా, లైసెన్సులు లేకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినా సరే నేటికీ దొడ్డిదారిన కల్తీ నెయ్యి గ్రామానికి చేరుకోవడంవిశేషం. వాటిని పూతరేకుల దుకాణాలకు సరఫరా చేయడం నిత్యకృత్యంగా జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో దాడులు నిర్వహించి చర్యలు తీసుకోకపోతే ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నడంతో పాటు పూతరేకుల పుట్టిల్లు అయిన ఆత్రేయపురం గ్రామానికి చెడ్డ పేరు వచ్చేలా కొంతమంది వ్యవహరించడం బాధాకరమైన విషయమని పలువురు పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మారకపోతే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

# భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం





**– అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు**

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. ఏడు శనివారాలు వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో అలరారుతున్న ఈ ఆలయానికి ఏడువారాల నోము నోచుకుని అష్టోత్తర పూజ కళ్యాణం నిర్వహించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని నమ్మకంతో భక్తులు కోర్కెలు తీర్చుకుంటున్నారు. అన్నదాన భవన నిర్మాణానికి వీరవాసరంకు చెందిన నిల్లా జయప్రకాశ్ వారి కుటుంబ సభ్యులు రూ.35 వేలు; వాడపల్లి గ్రామానికి చెందిన అల్లు సీత రమేష్, బిందు దంపతులు రూ.30,116లు విరాళం అందించారు.

వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం పార్కింగ్ వద్ద తాత్కాలిక అన్నదాన షెడ్డు పనులను పరిశీలించారు.

# చిరంజీవిని బహుముఖ ప్రజ్ఞావంతురాలు

**– సంస్మరణ సభలో సీపీఐ నేతలు స్టాలిన్, మధులు వెల్లడి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, సామాజిక సేవకురాలు డాక్టర్ పి.చిరంజీవిని కుమారి ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకు వెళ్ళాలని సీపీఐ సీనియర్ నేత డాక్టర్ చెలికాని స్టాలిన్ పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక ఐడియల్ కళాశాల ప్రాంగణంలో చిరంజీవి కుమారి సంస్మరణ సభను రెడ్ క్రాస్ కార్యదర్శి వైడి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి వివిధ రంగాల ప్రముఖులు సామాజిక వేత్తలు నివాళులు అర్పించారు. ముందుగా స్టాలిన్ మాట్లాడుతూ వామపక్ష, అభ్యుదయ ఉద్యమాల శ్రేయోభిలాషి, చరిత్ర అధ్యయనశీలి అని స్టాలిన్ కొనియాడారు

సీపీఐ రాష్ట్రనేత తాటిపాక మధు మాట్లాడుతూ మానవ సమాజం బాగుండాలని నిరంతరం తపన పడేవారని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశములో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంఎల్సీ బొర్రా గోపి మూర్తి, ఆదిత్య విద్యా సంస్థల సెక్రటరీ ఎన్.సుగుణ రెడ్డి, అరసం జిల్లా అధ్యక్షులు పి.సుబ్బరాజు, చింతపల్లి సుబ్బారావు, సిపిఎం నాయకుకులు దువ్వా శేషు బాబ్జి, వీరబాబు, రాజా, బ్యాంకు నాయకులు కె.ఆదినారాయణ మూర్తి, వక్కలంక రామకృష్ణ, డాక్టర్ చల్లపల్లి రవి తదితరులు ప్రసంగించారు.

# సమ్మర్ క్యాంపెయిన్ శిక్షణ తరగతులు ముగింపు

**– మే 2 నుండి జూన్ 10 వరకు జరిగిన కిషోరీ వికాస్ శిక్షణ తరగతులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని కుమారి కె. విజయ కుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి సిహెచ్ ఎస్ కె దుర్గా దేవి ఆధ్వర్యంలో... జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి చేబ్రోలు మరియు గొల్లప్రోలు గ్రామాలలో కిషోరీ వికాసము సమ్మర్ క్యాంపెయిన్ శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గారాణి మాట్లాడుతూ... మే 2 వ తేదీ నుండి జూన్ 10 వరకు జరిగిన కిషోరీవికాసం కార్యక్రమం బాలబాలికలకు ఎన్నో కొత్త పాఠాలను నేర్పిందని, కిషోర బాలికలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి దోహదపడిందని తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా డెవలప్ చేయాలి అనే అంశాల పైన అలాగే బాలల హక్కులు చట్టాలు కౌమర బాలబాలికల సమస్యలు ,ఆరోగ్యవంతమైన నేను, నా పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, పిల్లల సంరక్షణలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహ నిర్మూలన చట్టాల గురించి అలాగే ఫోక్స్ చట్టంపై అవగాహన, కౌమారంలో వచ్చే మార్పులు మరియు సమస్యల గురించి 18 సంవత్సరములు నిండకుండా వివాహం చేస్తే సంభవించే అనర్థాలు, మంచి స్పర్శ చెడు స్పర్శ, ఆహారం మరియు పోషకాహారం విలువలు, రక్తహీనత మరియు దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నైపుణ్య అభివృద్ధి మరియు వృత్తి మార్గదర్శనం, పొదుపు మరియు ఆర్థిక నిర్వహణ, బాలికలలో నాయకత్వం మరియు సాధికారత, శారీరక వ్యాయామాలు, క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత, ఫెసిలిటేటర్ గ్రూప్ డిస్కషన్స్ మరియు పిల్లలతో డ్రామాలు, రోల్ ప్లే లాంటివి చేయించడం జరిగిందని, దీని ద్వారా పిల్లల్లో ఉన్న స్కిల్స్ కూడా డెవలప్ చేయడం వాళ్ళని ఎడ్యుకేట్ చేయడం అనే అంశాల మీద పిల్లలకు ఈ తరగతులు ఎంతగానో ఉపయోగ పడ్డాయని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మానసా దేవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జి ఎం ఎస్ కె లు మరియు అంగన్వాడి కార్యకర్తలు హెల్త్ వర్కర్స్ డ్వాక్రా సంఘాల మహిళలు ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న బాలికలకు, సహకరించిన తల్లిదండ్రులకు గొల్లప్రోలు ఎంపీడీవో కె. స్వప్న చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిపి బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమాలలో సచివాలయం సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు మరియు గొల్లప్రోలు మహిళ పోలీసులు అంగన్వాడి కార్యకర్తలు మహిళలు కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులు మరియు ప్రాంతాలపై నిఘా

**–పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అనుమానాస్పద ప్రాంతాలు మరియు వ్యక్తులపై నిఘా పెట్టి జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రిక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో మంగళవారం ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వంటి అక్రమ రవాణా ను అడ్డుకోవడం, రైల్వే స్టేషన్ పరిసరాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టి, ప్రయాణికుల భద్రతను పెంచేందుకు ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తనిఖీలో పిఠాపురం పట్టణ ఎస్ఐ వి. మణికుమార్ మరియు ఆర్పీఎఫ్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోషల్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నాయి.

# 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి



- ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
- మహిళలకు జనరల్ షిఫ్టులు వేయాలి

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్** : రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఏరంగంలో పనిచేసే కార్మికైనా కనీస వేతనం 26,000 ఇవ్వాలని, భద్రత లేని రోజుల్లో శ్రామిక మహిళల చేత రాత్రులు పనిచేయడం ఆపాలని కోరుతూ సిఐటియు కాకినాడ రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సర్పవరం ఎం.ఆర్.ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కన్వీనర్ టి.రాజా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు సంపద సృష్టి పెట్టుబడిదారీ చేస్తున్నప్పుడు కార్మికుల పని గంటలు పెంచాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని, పగటి పూట భద్రత లేని పరిస్థితుల్లో రాత్రులు పనిచేసే శ్రామిక మహిళలు భద్రతకు ఎవరు బాధ్యత అని ప్రశ్నించారు. నిర్బంధంగా అధిక పని గంటలు పని చేయించడం వల్ల కార్మికులు మానసిక ఆరోగ్యం మరియు పై తీవ్ర ప్రభావం చూపుతుందని అనేక శాస్త్రీయ పరిశోధనలు తెలుపుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలు చేస్తుందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలు బాగా అభివృద్ధి చెంది లాభాలు సాధించాలంటే ఇప్పుడు ఉన్న కార్మిక చట్టాలు అడ్డు వస్తున్నాయని మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కి పెద్ద తేడా ఏమీ లేదని విమర్శించారు. మోడీ విధానాల్ని రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు సవరించి నేటికి 14 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ కాలంలో ఇంటి పన్నులు, కరెంటు చార్జీలు, పెట్రోల్ ధరలు, నిత్యవసర ధరలు పెంచుతూ కార్మికుల వేతనాలు మాత్రం పెంచకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేలకు పెంచి రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఓట్లు వేసి గెలిపించిన కార్మికులకు పని గంటలు పెంచడం దారుణం అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటల విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని దేశవ్యాప్తంగా జులై 9వ తేదీన జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు వి. వీరమణి, ఎస్. అన్నపూర్ణ, కనకమహాలక్ష్మి, రత్నం, వెంకటలక్ష్మి, కృప, ప్రసన్న, కిరణ్మయి, చక్రపాణి, సరస్వతి, చంద్ర, రత్నం, కామేష్, పి.రాజు, శివ, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అందరూ అవగాహన చేసుకోవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రపంచ నేత్రదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకినాడ ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్లో ఉన్న సత్యభాస్కర జీవన సంధ్య వృద్ధుల ఆశ్రమం ఆవరణలో నేత్రదాన అవగాహన కార్యక్రమం నిర్వహించి అక్కడ ఉన్న వారికి నేత్రదాన ఆవశ్యకతను గురించి బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా బాదం మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియాలు సేకరించామని అందువల్ల ప్రతి ఒక్కరు నేత్రదానం పైన అవగాహన చేసుకోవాలన్నారు. మన జిల్లాను అంధత్వ రహిత జిల్లాగా మార్చాలని తమ బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు 7472 కార్నియాలను సేకరించినట్లు బాలకృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న సభ్యులకు నేత్రదానంపై ప్రతిజ్ఞ చేసి నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలను బాలకృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో బాదం ఐ బ్యాంకు వైస్ చైర్మన్ కొల్లేపల్లి మురళీకృష్ణ, ఎం.నానాజీ, జి.రవికుమార్, కే.నాని, టి.వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న మున్సిపల్ కార్మికుల పనులు నిలుపుదల చేస్తాం




**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘ ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ బుద్ధి చరణ్‌కి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం 36 వేల రూపాయలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 12 గంటల పని దినాలు పెంపుదల విరమించుకోవాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఆప్కాస్ వర్కర్స్ పారిశుధ్య కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్స్ వర్తింప చేయాలని,పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ చెత్త కుప్పల్లో, కంపుకొట్టే కాలువలలో,రోడ్లపైన పనిచేసిన, చర్మవ్యాధులతో అనారోగ్యానికి గురైన 60 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేస్తే కనీసం ప్రభుత్వం మా సేవల సర్వీసును గుర్తించడం లేదని, చివరికి రిటైర్మెంట్ అయ్యేసరికి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బెనిఫిట్స్ మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితోపారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించాలని, పారిశుధ్య కార్మికులకు తప్పనిసరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని ఆయన అన్నారు. రిటైర్మెంట్ అయిన, మృతి చెందినవారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జులై 9వ తేదీన పర్మినెంట్ ఎంప్లాయ్ మినహా ఆప్కాస్ వర్కర్స్ పారిశుద్ధ్య కార్మికులు, టాయిలెట్ వర్కర్స్, కాకినాడ స్పెషల్ సానిటేషన్ వర్కర్స్ అన్ని రంగాల కార్మికుల విధులు నిలుపుదల చేస్తామని, సమ్మెలో పాల్గొంటామని, మా సమస్యల కోసం చేస్తున్న సమ్మెకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనిపల్లి అప్పన్న, రవీంద్ర, నాగేశ్వరరావు, తాతారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం అవంతి నగర్‌లో పంట కాలువపై అక్రమ కట్టడాలు

- చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : తిమ్మాపురం గ్రామం శివారు ఏపీఎస్పీ ఎదురుగా ఉన్న అవంతి నగర్‌లో ఇటీవల భూమి విలువ అమాంతంగా పెరగడంతో కబ్జాదారులు రోజుకో వేషంలో భూకబ్జాకు రంగం సిద్ధం చేశారు. ఎక్కడ కనబడితే అక్కడ షెడ్లు కింద వేసి భూమిని ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా అనతి కాలం నుండి వస్తున్న పంట కాలువ (బొంద కాలువ) గట్టుపై అక్రమ భవన కట్టడాలు కూడా నిర్మిస్తున్నారు. ఇలా ఎవరికి వారు అక్రమంగా పంట కాలువ గట్టుపై ఇరిగేషన్ డ్రైన్స్‌పై భవనాలు నిర్మించుకుంటూ పోతే రేపు వచ్చే వర్షాకాలంలో లోతట్టు ప్రాంతమైన ఈ ఏరియాలో నీరు బయటకు పోవడానికి దారిమార్గం లేక తీవ్ర ఇబ్బందులు ప్రజలు పడి గతంలోఎదుర్కొన్న సమస్యలను మళ్లీ ఎదుర్కొనవలసి వస్తుందని, ఇలాంటి సమస్యలు తలెత్తకుండా కొంతమంది కబ్జారాయుళ్లఆటకట్టించాలని, అక్రమ కట్టడాలను నిర్మూలించాలని, పంచాయతీ అధికారులు పాలకవర్గంవారు తక్షణమే వీటిపై దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని స్థానిక వాసులు కోరుచున్నారు.

# కౌలురైతు కార్డుల ప్రగతిపై సమీక్ష

- పాల్గొన్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, వీఆర్వోలతో కౌలు రైతుల కార్డుల ప్రగతిపై సమీక్షించారు. దీనిలో భాగంగా ఆమె తెలుపుతూ వీఆర్వోలు రైతులకు అందుబాటులో ఉండాలని, ఆమె సూచించారు. అలాగే ఇళ్ళ స్థలాల ధరఖాస్తులు, పిజిఆర్ఎస్ ధరఖాస్తుల పెండింగుపై సమీక్షించి త్వరితగతిన వాటిని పరిష్కరించాలని తహశీల్దార్ వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ, వీఆర్వోలు వాకలపూడి శ్రీనివాసరావు, బొదిరెడ్డి వెంకటేశ్వర రావు, అప్పారావు, కిరణ్, వెంకటేశ్వరరావు, సునీత, అక్షయ్, గంగాధరరావు, సత్యనారాయణ, సతీష్, వెంకటేషులు, మండలంలోని వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంపుకు సమ్మర్ క్యాంప్ దోహదం

- ఆర్డీఓ శ్రీరమణి, డిఎస్‌పి శ్రీహరిరాజు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థులలో సృజనాత్మకత పెంచుతాయని, వాటి ద్వారా విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి దోహదపడతాయని, పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, డిఎస్‌పి డి.శ్రీహరిరాజులు అన్నారు. మంగళవారం పెద్దాపురం చిల్డ్రన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంప్‌ముగింపు సభ అధ్యక్షులు బుద్దా శ్రీనివాస్ అధ్యక్షతన పెద్దాపురం పట్టణంలో యాసలపు సూర్యారావు భవనంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆర్డీఓ కె.శ్రీరమణి, డిఎస్‌పి డి.శ్రీహరిరాజులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానం, వికాసం కల్పించడమే లక్ష్యంగా ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోపలువురు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి.